క్లుప్తంగా

వైభవంగా శివపార్వతుల కల్యాణం



కల్యాణం తిలకిస్తున్న భక్తులు

బోథ్: మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం వద్ద మహా శివరాత్రిని పురస్కరించుకుని శుక్రవారం శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పూజారి అరవింద్ ఆధ్వర్యంలో మంత్రోచ్చారణల మధ్య కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే హరీశ్‌రావు క్షమాపణ చెప్పాలి'



మాట్లాడుతున్న సునీల్ చౌహాన్

ఆదిలాబాద్‌టౌన్: సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఉద్యోగులకు క్షమాపణ చెప్పాలని తెలంగాణ ప్రాంతీయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సునీల్‌చౌహాన్, వలబోజు గోపీ కృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తపస్ జిల్లా కార్యాలయంలో మాట్లాడారు. రైతుబంధు డబ్బులు నిలిపివేసి ఏసీ రూమ్‌లో కూర్చునే ఉద్యోగులకు జీతాలను చెల్లించిందని అనడం సరికాదన్నారు. ఆయన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. నెల నెల ఉద్యోగులు దాచుకున్న జీపీఎస్ సొమ్మును సకాలంలో ఇవ్వకుండా మానసికంగా ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. రాజకీయ లబ్ధి కోసం ఉద్యోగ, ఉపాధ్యాయుల జీతాలు ఆపి పథకాలకు నిధులు మళ్లించి ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. సమావేశంలో నాయకులు గంగాధర్, గోమంత్ రెడ్డి, రాజేశ్వర్, గంగయ్య, రాజ్‌కుమార్, అశ్విన్, సంతోశ్, శ్రీనివాస్, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

ఆదిలాబాద్: మహిళలు ఆత్మ విశ్వాసంతో ఎదగాలని జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ చిట్యాల సుహాసినీరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రంగినేని మనీషా అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు స్వశక్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎటువంటి సమస్యలు ఎదురైనా కుంగిపోకుండా మానసిక స్థైర్యంతో దూసుకెళ్లాలన్నారు. బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతుండటం గొప్ప విషయమన్నారు. అనంతరం కేంద్ర నిర్వాహకురాలు రేవతి బహెన్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, బ్రహ్మకుమారీలు, భక్తులు పాల్గొన్నారు.

కష్టపడిన ప్రతీ కార్యకర్తకు గుర్తింపు



మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డిని సన్మానిస్తున్న తుల అరుణ్ కుమార్

బోథ్: కాంగ్రెస్‌లో కష్టపడిన ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ఏఐసీసీ తెలంగాణ విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్‌కుమార్ అన్నారు. ఇటీవల బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన బొడ్డు గంగారెడ్డిని కాంగ్రెస్ నాయకులతో కలిసి సత్కరించారు. పార్టీ కోసం కష్టపడ్డ గంగారెడ్డిని మార్కెట్ చైర్మన్‌గా పార్టీ నియమించిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం సొనాలలో ఎంపీ టికెట్ ఆశావహ నాయకుడు ఆత్రం భాస్కర్ తులఅరుణ్ కుమార్‌ను సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో బజార్‌హత్నూర్ జెడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య, నాయకులు జావీద్ అహ్మద్, షేక్ షాకీర్, తాహెర్, జునెద్, అబూద్, సిర్పూర్ మహేశ్, రమణ రెడ్డి, చెట్లపెల్లి సుధీర్ పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన

నర్సాపూర్(జి): మండలంలోని నందన్ గ్రామ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. గ్రామానికే చెందిన కూన చిన్నక్క-పోశెట్టి, కూన లక్ష్మి-గంగన్న దంపతులు ఆలయ నిర్మాణ దాతలుగా వ్యవహరించారు. ముధోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా శివాలయానికి తన వంతుగా రూ.రెండు లక్షలు అందజేశారు. గ్రామంలో రూ.ఐదు లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు ఉమ్మడి జిల్లా జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్ భూమిపూజ చేశారు.



కుమ్మరివాడలోని శివాలయం వద్ద భక్తులు క్యూ



నేరడిగొండ: కుంటాల జలపాతం వద్ద భక్తుల రద్దీ



బోథ్: కైలాస్‌టేకిటి నర్మదేశ్వర ఆలయం వద్ద భక్తులు

ఓం నమః శివాయ

జిల్లా వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాల వద్ద బారులు తీరారు. శివుడికి, శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. శివనామస్మరణతో మార్మోగాయి. గుడిహత్నూర్ మండల కేంద్రంలోని అతి పురాతన శివాలయంలో, తలమడుగు మండలంలోని ఝరి, చెర్లపల్లి గ్రామంలోని రాజరాజేశ్వరాలయంలో, తాంసి శివాలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ అడ గ్రామంలో, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి పెండల్‌వాడ గ్రామంలో సతీసమేతంగా పూజలు చేశారు. నేరడిగొండ మండలం కుంటాల వద్ద సహజసిద్ధంగా ఏర్పడిన సోమేశ్వర ఆలయంలో భక్తులు పూజలు చేశారు. – సాక్షి, నెట్‌వర్క్



వినాయకచౌక్‌లోని గంగపుత్ర ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్



బేల: ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



జైనథ్: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శంకర్



సిరికొండ: శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



తలమడుగు: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



తాంసి: హోమంలో పాల్గొన్న భక్తులు



ఇచ్చోడ: సిరిచెల్మ ఆలయం వద్ద భక్తుల సందడి



సిరికొండ: పూజలు చేస్తున్న భక్తులు



రాంనగర్ శివాలయంలో..

మజ్జిగ పంపిణీ

ఇచ్చోడ: మండలంలోని సిరిచెల్మ మల్లికార్జున ఆలయ ఆవరణలో వేద సీడ్స్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. మజ్జిగా పంపిణీ కార్యక్రమాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్, బోథ్ సివిల్ మున్సిఫ్ జడ్జి హుస్సేన్ ప్రారంభించి మట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జాదవ్ రామారావు, రీజినల్ మేనేజర్ చెన్న రవి, సేల్స్ ఆఫీసర్ అల్లకొండ పోతన్న, తదితరులు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించాలి

సిరికొండ: కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను గౌరవిస్తుందని కాంగ్రెస్ మండలాధ్యక్షులు షేక్ ఇమామ్ అన్నారు. శుక్రవారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేస్తున్న మహిళ ఉద్యోగులను శాలువాతో సత్కరించారు. ఆడవారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ

తలమడుగు: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రుయ్యాడి గ్రామానికి చెందిన జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి 300 మందికి శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. దాదాపు మూడు లక్షల విలువ గల దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. పేదలకు దుస్తులు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. పండుగను పురస్కరించుకొని అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రకాష్‌రావు, వెంకన్న యాదవ్, పోతరెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

లోకేశ్వరం: అతివేగంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని పంచగుడి వంతెన వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనాదారులు తమ వాహనాల ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

- మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న
- ఘనంగా మహిళా దినోత్సవం

ఆదిలాబాద్‌టౌన్: మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. నాయకురాళ్లు స్వరూప, మమత, కరుణ, తులసీ, సురేఖ, సంగీత, పర్వీన్, ఉమా, విజ్జగిరి నారాయణ పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని ధన్నూర్(బి) గ్రామంలో రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న మాట్లాడుతూ.. పురుషులతో సమానంగా మహిళలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు.

ఇంద్రవెల్లి: మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పారిశుధ్య మహిళ కార్మికులకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ మసుద్, నాయకులు సోన్‌కాంబ్లే జితేందర్, ఎండీ జహీర్, సోమోరే నాగోరావ్, చహకటి మానిక్‌రావ్, సోమసే వెంకట్‌రావ్ పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌టౌన్: కేక్‌కట్ చేస్తున్న జోగు రామన్న

ఆదిలాబాద్‌రూరల్: మావల మండలంలోని బట్టిసావర్‌గాం శివారు ప్రాంతంలోని కుమురం భీం గూడలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. తుడుం దెబ్బ రాష్ట్ర, జిల్లా మహిళలతో పాటు రిమ్స్ అసోసియేట్ ప్రొఫెసర్ నైతం సుమలత, సుగుణక్క, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ నిర్వాహక అధ్యక్షుడు భూపెల్లి శ్రీధర్ అన్నారు. మండలంలోని మల్యాల్ గ్రామంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంర కోటేశ్వర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిముద్ ఖాన్, గుమ్మడి భీంరెడ్డి, నారాయణ్‌రెడ్డి, ముస్తాఫా, గోవర్ధన్ పాల్గొన్నారు.



ఇంద్రవెల్లి: కార్మికులను సన్మానిస్తున్న నాయకులు

- ముఖరా(కె) లో ఏర్పాటు చేసిన మహిళ దినోత్సవ వేడుకలో బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. ముఖరా(కె) సర్పంచ్ గాడ్గే మీనాక్షిని సత్కరించారు. ఎంపీటీసీ గాడ్గే సుభాష్, మహేందర్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.
- విద్యార్థినులు అన్ని రంగాల్లో పోటీపడాలని బోథ్ మున్సిఫ్ సివిల్ జడ్జి హుస్సేన్ అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో కేజీబీవీలో ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో పాల్గొని మాట్లాడారు. విద్యార్థినులు ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రారంభం కాని నర్సరీలు



కోసాయిలో మొలకెత్తని మొక్కలు

- నత్తనడకన సాగుతున్న పనులు
- పట్టించుకోని ప్రత్యేకాధికారులు
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

తలమడుగు: మండలంలోని గ్రామ పంచాయతీలలో జాతీయ ఉపాధిహామీ పథకం కింద నర్సరీలను ఏర్పాటు చేస్తున్నారు. ఒక గ్రామ పంచాయతీ నర్సరీలో పదివేల చొప్పున మొక్కలు పెంచుతున్నారు. మండలంలో 28 గ్రామ పంచాయతీలలో బరంపూర్, తలమడుగు, కూచులపూర్, లింగి, సుంకిడి, కజ్జర్ల, దేవపూర్, ఖోడథ్, ఝరి,ఉమ్రీ, కోసాయి, లక్ష్మింపూర్, కొత్తూర్, డొర్లి, లచ్చమ్‌పూర్, పల్సి(కె), పూనగుడ గ్రామాలు ఉండగా.. అందులో కొండపైన గల రత్నాపూర్, పల్సి(బి), పల్సితండా గ్రామాలు మినహా 25 గ్రామ పంచాయతీలలో నర్సరీలను ఏర్పాటు చేశారు. ఒక గ్రామ పంచాయతీకి పదివేల మొక్కలు నాటాల్సి ఉంది. నర్సరీ పనులు సెప్టెంబర్ అక్టోబర్‌లో ప్రారంభించాల్సి ఉండగా.. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదు. కొన్ని గ్రామాల్లో కనీసం విత్తనాలు నాటలేదు. మరికొన్ని గ్రామాల్లో ప్రభుత్వ స్థలం లేని కారణంగా ప్రైవేట్ స్థలం దొరకక పనులు ప్రారంభం కాలేదు. దీంతో అనుకున్న సమయంలో మొక్కలు చేతికి వచ్చే అవకాశం ఉండదు. మొక్కలు చిన్నవిగా ఉండడంతో వేసవిలో ఎండ వేడిమిని తట్టుకోలేక ఎండిపోయే అవకాశం ఉంది. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది.

వివిధ రకాల మొక్కలు..

పండ్ల మొక్కలు సీతాఫలం, జామ, బొప్పాయి మొక్కలు, పొలం గట్ల మీద నాటే మొక్కలు టేకు, గన్నేరు, గులాబీ, మందారం, పారిజాతం, కానుగా, జిల్లెడ, వేప, రావి, కానుగా మొక్కలను నర్సరీలలో పెంచుతున్నారు. ఇప్పటికే గ్రామపంచాయతీల అధికారులు విత్తనాలను ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేశారు. ఈ విత్తనాలను నాటేందుకు ఉపాధిహామీ సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో వారి స్థానంలో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించారు. అధికారులు సైతం తూతు మంత్రంగా చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారు. ప్రభుత్వం మంచి లక్ష్యంతో నర్సరీలను ఏర్పాటు చేస్తే అధికారుల నిర్లక్ష్యం కారణంగా అవి ముందుకు సాగడం లేదు. దీంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నర్సరీలపై దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి

ఇచ్చోడ: సిరిచెల్మ మల్లన్న ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో గ్రామస్తులతో మాట్లాడారు. కాకతీయల కాలంలో నిర్మించిన మల్లన్న ఆలయానికి బీఆర్‌ఎస్ హయాంలో నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు గాడ్గే సుభాష్, పాండురంగ్, తృప్తి గంగాధర్, తదితరులు ఉన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజమే

నేరడిగొండ: క్రీడల్లో గెలుపోటములు సహజమేనని, యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని నారాయణ్‌పూర్ (గౌలిగూడ) గ్రామ యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

నేరడిగొండ: ఆధ్యాత్మికంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రస్తుతం భక్తిభావన సన్నగిల్లుతుందని, పాశ్చాత్య సంస్కృతికి అలవాటుపడి చెడు మార్గంలో పయణిస్తున్నారని తెలిపారు. ప్రతిరోజు దేవుడిని పూజించాలన్నారు. వీడీసీ అధ్యక్షుడు ఏలేటి రవీందర్ రెడ్డి, ఎంపీపీ రాథోడ్ సజన్, పెంట వెంకట రమణ, రాథోడ్ సురేందర్, భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఉద్యమించాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ అనిత

ఆదిలాబాద్‌టౌన్: మహిళా హక్కుల సాధనకు ప్రతీ మహిళ ఉద్యమించాలని బాలికల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనిత అన్నారు. టీఎస్ యూటీఎఫ్, ఐద్వా, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో డైట్ కాలేజీలో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి హాజరై మాట్లాడారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా, అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నారు. హక్కుల పరిరక్షణ కోసం సాగే ఉద్యమాల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలని, హరించుకుపోతున్న హక్కులను పోరాటాలతో సాధించుకోవాలని కోరారు. నాయకులు వెంకట్, స్వామి, అశోక్, సురేఖ, శ్రీలత, జమున, శకుంతల, శ్రీనివాస్, శివన్న, శంకర్ పాల్గొన్నారు.

'ఆదిలాబాద్ ఎంపీ స్థానం కాంగ్రెస్‌దే'

బోథ్: ఆదిలాబాద్ ఎంపీ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకోబోతుందని ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్ అన్నారు. శుక్రవారం సొనాల గ్రామంలో పర్యటించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులతో మాట్లాడారు. ఏఐసీసీ విచార్ విభాగ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డిలను కలిశారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో నాయకులు గాజుల పోతన్న, లోలపు పోశెట్టి, సుధీర్, సిర్పూర్ మహేశ్, జావిద్, అబూద్ పాల్గొన్నారు.



తుల అరుణ్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్

కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజర్షి షాను కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు చరణ్ గౌడ్, ఆనంద్‌రావు, చంద్రశేఖర్, నాగరాజు, ప్రభాకర్ పెంటన్న, అడెళ్ల, సంటెన్న పాల్గొన్నారు.



కలెక్టర్‌ను సన్మానిస్తున్న నాయకులు

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని తాటిగూడ కాలనీలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పలువురు యువకులు, కాలనీవాసులు పార్టీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సివిల్ ఇంజనీర్ ఫిరోజ్‌ఖాన్‌తో కలిసి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, రషీద్ ఉల్ హక్, వెంకట్ రెడ్డి, షకీల్, తదితరులు పాల్గొన్నారు.



కండువా కప్పుతున్న శ్రీనివాసరెడ్డి